క్లుప్తంగా

బస్‌పాస్ మేళాను వినియోగించుకోండి

కృష్ణా: మండలంలోని దివ్యాంగులకు రాయితీతో కూడిన బస్‌పాస్‌లను అందించేందుకు శనివారం మండల కేంద్రంలో నిర్వహించే మేళాకు హాజరుకావాలని పాయింట్ కంట్రోలర్ ప్రభాకర్, ఆఫీసర్లు చాంద్‌పాషా, ఆంజనేయులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధానంగా సదరం సర్టిఫికెట్‌తోపాటూ ఆధార్‌కార్డ్, ఒక ఫొటోను తీసుకురావాలని సూచించారు. వీరికి 50శాతం రాయితీతో బస్‌పాస్‌ను అందిస్తున్నట్లు తెలిపారు.

ఆర్థిక సాయం అందజేత



నర్వ: మండల కేంద్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులు గత వారం రోజులక్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు కావడంతో వారిని విండో మాజీ చైర్మన్ బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఈ మేరకు ఎస్‌వీఎస్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సద్దలి లక్ష్మారెడ్డిని, జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కోట్ల అయ్యన్ననలను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. వారు త్వరగా కొలుకోవాలని మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు.

'కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం'

మరికల్: తొమ్మిదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి ప్రజలు తగినగుణపాఠం చెబుతారని, కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని మండల బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఎలిగండ్ల హన్మంతు, చిన్న బాలు, ఆనంద్ అన్నారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ అమలు చేసిన మ్యానిఫెస్టో పథకాలకు ప్రజలు ఆకర్షితులవుతున్నారన్నారు. ఈ అవినీతి ప్రభుత్వానికి ప్రజలు రాబోయే ఎన్నికల్లో బుద్ధిచెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

ఎఫ్‌ఎల్‌ఎన్ వర్క్ బుక్స్ పంపిణీ



ధన్వాడ: మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో శుక్రవారం ఎఫ్‌ఎల్‌ఎన్ వర్క్‌బుక్స్ పంపిణీ చేశారు. సీఎంఓ రాజేంద్రకుమార్ చేతుల మీదుగా సీఆర్‌పీ, ఉపాధ్యాయులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకట్రాములు, రాఘవేందర్‌నాయుడు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీకి జిల్లా న్యాయవాదులు



నారాయణపేట: బార్‌కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 23, 24 తేదీల్లో జరిగే ఇంటర్నేషనల్ లాయర్స్ కాన్ఫరెన్స్‌కు శుక్రవారం పేట బార్ అసోసియేషన్ నుంచి న్యాయవాదులు బయలుదేరి వెళ్లారు. ఈ కాన్ఫరెన్స్‌కు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దమోదర్‌గౌడ్, ఉపాధ్యక్షుడు నందునామాజీ, ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి, కార్యదర్శి భీంరెడ్డి, న్యాయవాదులు నర్సింహులు, శ్రీనివాసులు, నారాయణలు తదితరులు ఉన్నారు.

తహసీల్దార్‌కు సమ్మె నోటీస్ అందజేత



మరికల్: పెండింగ్ బిల్లులు చెల్లించాలని నిరసిస్తు శుక్రవారం మండల తహసీల్దార్ సునితకు మధ్యాహ్నభోజన కార్మికులు సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షురాలు తిరుపతమ్మ మాట్లాడుతూ.. 9నెలలుగా పెండింగ్ బిల్లులు ఇవ్వకపోవడంతో అప్పులుచేసి విద్యార్థులకు భోజనం పెడుతున్నట్లు వారు ఆందోళన వ్యక్తంచేశారు. మధ్యాహ్నభోజన కార్మికులు భాగ్య, అనిత, రఘు, రాము తదితరులు పాల్గొన్నారు.

మక్తల్: మధ్యాహ్నభోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని శుక్రవారం మున్సిపాలిటీలో ఎమ్మార్సీ కార్యాలయంలో కార్మికులు ధర్నా చేశారు. ఈ మేరకు ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు వెంకటేష్ మాట్లాడుతూ.. కార్మికులకు సకాలంలో బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొండన్న, జిల్లా నాయకుడు నర్సింహులు, బాబామ్మ, లలిత, ప్రవీణ్, వెంకటమ్మ, పద్మమ్మ, అనిత, పద్మమ్మ, వెంకటమ్మ, వెంకటమ్మ, జ్యోతి, రాజమ్మ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతా హీ సేవపై అవగాహన

దామరగిద్ద: స్వచ్ఛతా హీ సేవ పక్షోత్సవాలను విజయవంతం చేయాలని జెడ్పీ సీఈఓ, స్వచ్ఛత హీ సేవా జిల్లా నోడల్ అధికారి జ్యోతి అన్నారు. శుక్రవారం మండలంలోని జెడ్పీఉన్నత పాఠశాలల్లో కొనసాగుతున్న స్వచ్ఛతా హీ సేవ పక్షోత్సవ కార్యక్రమాలను ఎంపీడీఓ శ్రీధర్‌తో కలిసి పర్యవేక్షించారు. గ్రామల్లో ఇంటిపరిసరాలు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ఇతర పబ్లిక్ స్థలాల్లో పాటించాల్సిన స్వచ్ఛతను వివరించారు. విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించేలా చిత్రలేఖనం క్విజ్, ఉపన్యాస, వ్యాసచరన స్వయం సహాయక బృందాలకు స్వచ్ఛత సమ్మేళనాలు, శుక్రవారం స్వచ్ఛత కుటుంబాలు, స్థలాల పౌరుల గుర్తింపు, సన్మానం చేపట్టాలన్నారు. అక్టోబర్ 2వరకు పక్షోత్సవాలను విజయవంతం చేయాలని ఆదేశించారు. మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న జెడ్పీ సీఈఓ జ్యోతి

మాగనూర్: మండల పరిధిలోని కొత్తపల్లిలో శుక్రవారం స్వచ్ఛతా హీ సేవ పక్షోత్సవాల్లో భాగంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలోని ఇంటింటికీ తిరిగి స్వచ్ఛతా హీ సేవపై అవగాహన నిర్వహించారు. ముఖ్యంగా వర్షాకాలం కావడంతో గ్రామాల్లో నీటినిల్వ ద్వారా దోమల వృద్ధిపై అవగాహన కల్పిస్తున్న డ్రమ్‌లతోపాటు ఎక్కువరోజులు నీటినిల్వ ఉన్న ప్రాంతాల్లోని నీటిని పారబోయించారు. పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం సాధ్యమని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రతపై తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కిషోర్, ఆశకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మాగనూర్‌లో అవగాహన కల్పిస్తున్న పంచాయతీ కార్యదర్శి కిషోర్

కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె

నారాయణపేట: తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్కు వద్ద చేపట్టిన సమ్మె శుక్రవారంతో 12వ రోజుకు చేరింది. ఈ మేరకు అంగన్‌వాడీలు మాట్లాడుతూ.. అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని, పర్మినెంట్ చేయడంతో పాటు ఉద్యోగభద్రత కల్పించాలని తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ బాల్‌రాం, ఆ యూనియన్ నాయకులు సావిత్రిబాయి, విజయలక్ష్మి, రమాదేవి, చెన్నమ్మ, పద్మరాణి పాల్గొన్నారు.

మక్తల్: అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మె శుక్రవారంతో 12వ రోజుకు చేరింది. వీరికి సమ్మెకు మాజీ ఎమ్మెల్యే సీతదయాకర్‌రెడ్డి మద్దతు తెలిపి మాట్లాడారు.. అంగన్‌వాడీలు తమ డిమాండ్ల సాధనకోసం గత 12రోజులుగా సమ్మెచేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరికాదన్నారు.



మక్తల్‌లో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సీతాదయాకర్‌రెడ్డి

సమాన పనికి సమానవేతనం ఇవ్వాలని, కనీస వేతనం రూ. 26 వేలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రాంరెడ్డి, సిద్దార్థరెడ్డి, రవీందర్, విష్ణు, వేనుగోపాల్, జిల్లా నాయకులు నర్సింహ, మండల కన్వీనర్ గోవింద్‌రాజు, శ్రీహరి, ఏఐటీయూసీ నర్సింహ, విజయలక్ష్మి, జమున, రాధిక, శ్రీలత, అంబిక, లక్ష్మి, సునీత, సురేఖ, మల్లమ్మ, భాగ్యమ్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి సర్వే



ధన్వాడ: ప్రస్తుతం వర్షకాలం సీజన్‌లో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ప్రభుత్వ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే కార్యక్రమం నిర్వహిస్తున్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆశకార్యకర్తలు ఇంటింటి తిరిగి సర్వేచేశారు. ఈ సందర్భంగా ప్రతి ఇంట్లో ఎంతమంది ఉంటున్నారు. ఇప్పటివరకు ఎంతమందికి జ్వరాలు వచ్చాయి అనే విషయాలను సర్వేద్వారా వివరాలు సేకరిస్తున్నారు. కార్యక్రమంలో చంద్రకళ, రాధ, శివ తదితరులు పాల్గొన్నారు.

గుణాత్మక విద్యను అందించాలి



ఉపాధ్యాయితో మాట్లాడుతున్న ఎంఈఓ

మాగనూర్: విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలని ఇన్‌చార్జి ఎంఈఓ వెంకటయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జెడ్పీఉన్నత పాఠశాలలో జరుగుతున్న తొలిమెట్టు శిక్షణ కార్యక్రమాన్ని ఆయన సందర్శించారు. ఈ మేరకు ఆయన ఉపాధ్యాయులనుద్దేశించి మాట్లాడుతూ.. విద్యార్థుల్లో గుణాత్మక విద్యను అందించడంలో ప్రతి ఉపాధ్యాయుడు కృషిచేయాలని సూచించారు. కార్యక్రమంలో డీఆర్‌పీ నరేందర్, ఆర్‌పీలు ప్రశాంత్‌కుమార్, వంశీకృష్ణ, శేఖర్, రాధారాణి, అజయ్, తిమ్మన్న, బలరాం, రాములు, ఉపాధ్యాయులు నర్సింహారెడ్డి, రమేష్, వెంకటేష్, లక్ష్మారెడ్డి, దీప, విశాలక్ష్మి పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో విద్యార్థికి సన్మానం



మాగనూర్: మండల కాంగ్రెస్ పార్టీ తరుపున ఆర్‌ఎంపీ డాక్టర్ ఖాజాహూస్సేన్ కూమారుడు ఎండీ పర్వేజ్ ప్రతిమ రిలీఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్‌సైన్స్‌వరంగల్ గవర్నమెంట్ ఎంబీబీఎస్ సీటుసాధించిన సందర్భంగా స్థానిక మజీద్ ఆవరణలో ఘనంగా సన్మానించారు. ఈ మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతంలో ఉంటు పేదలకు సేవలందిస్తున్న ఆర్‌ఎంపీ వైద్యుడు తనయుడు పర్వేజ్ ఎంబీబీఎస్ సీటు సాధించడం చాలా సంతోషమన్నారు. కాంగ్రెస్‌నాయకులు ఉజ్జెల్లి కృష్ణయ్య, వేణు, గడ్డం నరేష్, చక్రపాణిరెడ్డి పాల్గొన్నారు.

షీటీమ్స్‌పై అవగాహన కలిగి ఉండాలి

నారాయణపేట రూరల్ : మహిళలు, బాలికలు షీ టీమ్స్ అవగాహన కలిగి ఉండాలని షీ-టీమ్ జిల్లా ఇన్‌చార్జి ఇందిర అన్నారు. శుక్రవారం మండలంలోని బొమ్మన్‌పాడు జెడ్పీస్కూల్ విద్యార్థులకు అవగాహన నిర్వహించి మాట్లాడారు.. మహిళలు, బాలికలతో ఎవరైనా ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్, ప్రేమ పేరుతో వేదింపులకు పాల్పడితే వెంటనే డయల్ 100, మహిళా హెల్ప్‌లైన్ నెంబర్ 87126 70398కు కాల్‌చేసి ఫిర్యాదు చేయాలన్నారు. సైబర్ నేరాలను అరికట్టడానికి సెల్‌ఫోన్ వినియోగం తగ్గించాలని, అమ్మాయిలకు గుడ్, బ్యాడ్ టచ్ గురించి తెలిసి ఉండాలన్నారు.అమ్మాయిలతోపాటు మగపిల్లల్లోను మార్పు రావాలన్నారు. కేసుల్లో ఇరుక్కుంటే భవిష్యత్‌లో ఉద్యోగ అవకాశాలు కోల్పోతారని హెచ్చరించారు. కార్యక్రమాల్లో ఏఎస్ఐ శ్రీదేవి, హెచ్‌ఎం, టీచర్లు, షీటీం సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఇందిర

ఆశలకు కనీసవేతనం అమలు చేయాలి



అధికారి బాలాజీకి సమ్మెనోటీస్‌ను అందజేస్తున్న ఆశలు

నారాయణపేట: ఆశ కార్యకర్తలకు కనీసవేతనం రూ.18 వేలు అమలుచేయాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా సెప్టెంబర్ 25నుంచి సమ్మెలోకి వెళ్తున్నామని యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బాలమణి ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా ఆస్పత్రిలో పీపీ యూనిట్ అధికారి బాలాజీకి సమ్మెనోటీస్ అందజేశారు. ఈమేరకు ఆమె మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాలకు క్షేత్రస్థాయిలో వైద్యసేవలందిస్తున్న ఆశలకు కనీస వేతనం అమలు కావడం లేదన్నారు. పారితోషికం పేరుతో ఆశలను శ్రమదోపిడికి గురిచేస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు ఉమ, నరసమ్మ, రమాదేవి పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలి

మాగనూర్: పంచాయతీ అధికారులు పారిశుద్ధ్యంపై దృష్టిసారించాలని ఎంపీడీఓ శశికళ అన్నారు. శుక్రవారం ఆమె మండల పరిధిలోని వర్కూర్ గ్రామాన్ని సందర్శించారు. ఈమేరకు ఆమె గ్రామంలోని పలు వీధులను పరిశీలించి పారిశుద్ధ్య పనులు మెరుగుపడాలని సూచించారు. పంచాయతీ కార్మికులు పంచాయతీ ట్రాక్టర్ ద్వారా హరితహారం మొక్కలకు నీరుపోయడంతోపాటు గ్రామంలోని వీధులో చెత్తను క్రమం తప్పకుండా సేకరించాలన్నారు. విధులపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం గ్రామపంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



మురుగు కాల్వలను శుభ్రంచేయాలని అధికారులకు చూయిస్తున్న ఎంపీడీఓ

నిమజ్జనానికి తరలిన గణనాథులు

నారాయణపేట రూరల్ : ఐదురోజులుగా పూజలందుకున్న గణనాథుడు శుక్రవారం నిమజ్జనానికి తరలాడు. పట్టణంలోని వివిధ మండపాల్లో కొలువైన గణనాథుడిని దర్శించుకునేందుకు శుక్రవారం సాయంత్రం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అంతకుముందు అశోక్‌నగర్, అంబేద్కర్‌చౌరస్తా, శాతవాహన కాలనీలో ప్రతిష్ఠించిన వినాయక మండపాల్లో పెద్దఎత్తున అన్నదానం చేశారు. మండలంలోని చిన్నజట్రం, అంత్వార్, కొల్లంపల్లి, బొమ్మన్‌పాడు తదితర గ్రామాల్లో వివిధ ఆలయాలతోపాటు మండపాల్లో కొలువుదీరిన వినాయకుడికి ప్రత్యేక పూజల అనంతరం నిమజ్జనానికి తరలించారు. ప్రత్యేక వాహనంలో ఇతిహాసక, రాజకీయ ఘట్టాలను జోడించి అంకరణలు చేపట్టారు. గ్రామ పురవీధుల గుండా ఊరేగిస్తూ గంగమ్మ ఒడికి చేర్చారు. ఆయా గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పోలీసులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



నారాయణపేటలో మట్టి వినాయకుడికి హారతి ఇస్తున్న భక్తులు

మరికల్: మండలంలోని ఐదురోజులుగా పూజలందుకున్న గణనాథుడు శుక్రవారం నిమజ్జనానికి తరలాడు. ట్రాక్టర్లపై విగ్రహాలను ఎక్కించి ప్రత్యేక అలంకరణలు చేసి ఆటపాట, భజనలు, ఊరేగింపుగా వెళ్లి బండర్‌పల్లి వాగులో నిమజ్జనం చేశారు.



మరికల్‌లో నిమజ్జనాన్నికి తరలిన గణనాథుడు



పేటలో కొల్లంపల్లి రచ్చకట్ట వినాయకుడిని దర్శించుకున్న గ్రామస్తులు



నారాయణపేటలో గణనాథుడి నిమజ్జన వేడుకల్లో చంద్రయాన్ ప్రయోగ అలంకరణ

ముగిసిన ఎస్‌జీఎఫ్ పోటీలు



బహుమతులు అందిస్తున్న డీవైఎస్‌ఓ, ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ

నారాయణపేట రూరల్ : పట్టణంలోని మినీస్టేడియం గ్రౌండ్‌లో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ క్రీడాపోటీలు శుక్రవారం ముగిశాయి. మండలస్థాయిలో పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొనగా ఖోఖో పోటీలలో అండర్-14బాలుర విభాగంలో జెడ్పీహెచ్‌ఎస్ జాజాపూర్, జెడ్పీహెచ్‌ఎస్ కోటకొండ, బాలికల విభాగంలో జెడ్పీహెచ్‌ఎస్ జాజాపూర్, పీహెచ్‌ఈఎస్‌లు ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారు. అదేవిధంగా అండర్-17 బాలుర విభాగంలో జెడ్పీహెచ్‌ఎస్ జాజాపూర్, కాకతీయస్కూల్, బాలికల విభాగంలో టీఎస్‌డబ్ల్యూఆర్‌ఎస్, జెడ్పీహెచ్‌ఎస్ జాజాపూర్ విన్నర్, రన్నర్‌లుగా నిలిచారు. వీరికి డీవైఎస్‌ఓ వెంకటేష్‌శెట్టి, నర్సింహులు బహుమతులు అందజేశారు. పీఈటీలు రమణ, అక్తర్‌పాషా, రాజశేఖర్, పర్వీన్‌బేగం, కృష్ణవేణి, రాధిక పాల్గొన్నారు.

పాతవే కాలేదు.. కొత్త పనులా?

కౌన్సిల్ సమావేశంలో సభ్యుల వాదన

నారాయణపేట: పట్టణంలో ఇది వరకుపట్టిన పనులే ఇంత వరకు పూర్తి కాలేదు.. బిల్లులు రావడం లేదంటూ కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు.. మళ్లీ కొత్త పనులకు ప్రతిపాదనలు పెట్టి మంజూరు చేస్తున్నామంటే ఎలా అంటూ పలువురు కౌన్సిలర్లు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. ఇందుకు మున్సిపల్ చైర్‌పర్సన్ అనసూయ స్పందిస్తూ త్వరలోనే అన్ని పనులు పూర్తవుతాయని.. కొత్త వాటిని సైతం మరో మూడు నెలల్లో పూర్తిచేస్తామని చెప్పారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ అధ్యక్షతన కౌన్సిల్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ హరినారాయణభట్టడ్ మాట్లాడుతూ తన వార్డులో రూ. 50 లక్షలతో పనులు మంజూరు చేయించారు.. ఇప్పటి వరకు కనీసం రూ.5 లక్షల పనులైనా చేపట్టారా..? అంటూ అధికారులను నిలదీశారు. కౌన్సిలర్ సత్యరఘుపాల్ మాట్లాడుతూ.. పట్టణంలోని పలువార్డుల్లో జరుగుతున్న పనులకు వెంటనే కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంతో పూర్తి చేయడం లేదని తమ వద్ద కాంట్రాక్టర్లు వారి గోడును చెప్పినట్లు సమావేశం దృష్టికి తెచ్చారు. ఇందుకు సంబంధిత అధికారి సమాధానం ఇస్తూ పనులు జరిగిన తర్వాత రికార్డుచేసి వారికి బిల్లులను చేయడం జరుగుతుందన్నారు. అనంతరం అజెండాలో ప్రతిపాదించిన అంశాలను కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానిస్తూ ఆమోదించారు. మున్సిపల్ కమిషనర్ సునీత, అధికారులు, కౌన్సిలర్లు ఉన్నారు.

పెండింగ్ బకాయిలు చెల్లించాలని 'ఫీజు దీక్ష'



దీక్షలో మాట్లాడుతున్న నరహరి

నారాయణపేట రూరల్ : విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని శ్రీ వివేకానందపార్క్ వద్ద 'ఫీజు దీక్ష'ను చేపట్టారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి కాశీనాథ్ పూలదండలు వేసి ప్రారంభించారు. అనంతరం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మోహన్, నరహరి మాట్లాడుతూ.. విద్యారంగంపై కేసీఆర్ చిన్నచూపు చూస్తున్నారని, పేద, మధ్యతరగతి విద్యార్థుల ఉన్నతచదువుకు అవసరమైన ప్రభుత్వ సాయం ఏళ్లతరబడి పెండింగ్‌లోనే ఉన్నాయని దుయ్యబట్టారు. ప్రభుత్వం స్పందించి బకాయిలు విడుదల చేయకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం సమస్యలపై తహసీల్దార్ రాణా ప్రతాప్‌సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బలరాం, సాయికుమార్, రవి, కిరణ్, పవన్, ప్రవీణ్, శశి, నరేష్, పాండు, అశోక్, కనకప్ప, కవిత, నవిత పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వినాయక పూజలు



ఊట్కూరులో వినాయకుడికి పూజలు చేస్తున్న భక్తులు



ధన్వాడలో..

ఊట్కూరు: వినాయక ఉత్సవాల సందర్భంగా శుక్రవారం ఆయా వినాయక మండపాల వద్ద భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తున్నారు. ఊట్కూరు, పులిమామిడి, పగిడిమారి, అమీన్‌పూర్ గ్రామాల్లో వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. పలు వినాయక మండపాల వద్ద రాత్రివేళలో యువతీ, యువకులు కోలాటం, భజనలు తదితర కార్యక్రమాలు చేపడుతున్నారు.

ధన్వాడ: మండలంలోని హన్మన్‌పల్లిలో హనుమాన్ ఆలయం వద్ద ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద స్వామివారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలి



రోడ్డుపై ధర్నా చేస్తున్న ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు

నారాయణపేట: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పార్లమెంట్‌లో ఎస్సీవర్గీకరణ బిల్లుపెట్టి చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు అన్నారు. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలో కలెక్టరేట్‌ను ముట్టడించేందుకు వెళ్లిన నాయకులను శాసన్‌పల్లి రోడ్డు మార్గంలోనే పోలీసులు బారికేడ్లు పెట్టి అడ్డుకోవడంతో అక్కడే నినాదాలు చేస్తూ ధర్నా చేపట్టారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వందరోజుల్లోనే వర్గీకరణ చేస్తామనిహామీ ఇచ్చి మరిచిందన్నారు. ఈ దేశాన్ని తొమ్మిది సంవత్సరాల నుంచి పరిపాలిస్తూ వర్గీకరణ చేయకుండా మాదిగలను మోసం చేస్తుందని బీజేపీ ప్రభుత్వాన్ని దుయ్యబట్టారన్నారు. అనంతరం పలువురు వెళ్లి కలెక్టరేట్‌లోని ఏఓ నర్సింగ్‌రావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు నర్సింహ, వెంకటయ్య, గడ్డం కృష్ణయ్య, నాగేష్, వెంకటేష్, ఆంజనేయులు, భీమేష్ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు

వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు

శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

99516 02829

మహబూబ్‌నగర్ జిల్లా: 90102 34478, 90105 22215, 97051 35557, 90108 69797, జడ్చర్ల: 97051 35557

నాగర్‌కర్నూల్ జిల్లా: 90100 06785

వనపర్తి జిల్లా: 95539 55603

జోగులాంబ గద్వాల జిల్లా: 95539 55603

నారాయణపేట జిల్లా: 90109 62007

Office mail : advtmbnr@gmail.com